


# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 6 సెప్టెంబర్ 2025 - పేజీలు 8


# శ్యామ్ @ స్కామ్

## కూటమి ప్రభుత్వ ప్రతిష్టకే ఎసురా..?



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. పేరిట అనంత వేదికగా ఈనెల 10న భారీ బహిరంగ సభ నిర్వహించబోతోంది. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ నిర్వహిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి యువతను తమ వైపు ఆకర్షితులను చేసుకుంది. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించి తన ప్రతిష్టను పెంచుకుంది. సూపర్ సిక్స్ పథకాలలో మెగా డీఎస్సీ ఎంత ప్రతిష్టాత్మకమో కూటమి ప్రభుత్వ పెద్దలకు బాగా తెలుసు. అయితే.. ఏముంది గర్వకారణం. ఇంతటి మెగా డీఎస్సీ ప్రకటననే తన అక్రమ కాసుల వనరుగా మార్చుకున్న శ్యామ్ @ స్కామ్ కథను ఈ కథనంలో చూద్దాం.

- మెగా డీఎస్సీ కోచింగ్ పేరిట భారీ అవినీతి...
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకే మస్కా..
- తప్పుడు ఫలితాలు చూపి.. విజయోత్సవ సభకు మినిస్టర్‌కు ఆహ్వానం...
- మంత్రి లోకేష్ సీరియస్‌గా పరిగణిస్తే కటకటాల పాలు కాక తప్పదు..







గుంటూరు జిల్లా నేటిదినపత్రి

సూర్య బ్యూరో

### ఆ ఒక్కడికే టెండరు

మెగా డీఎస్సీ ప్రకటించిన వెంటనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఆయా సంక్షేమ శాఖల ద్వారా తర్ఫీదును ఇచ్చేందుకు రాష్ట్రంలో బాగా పేరున్న కోచింగ్ సెంటర్లను టెండర్లకు ఆహ్వానించింది. అయితే.. తన వక్ర బుద్ధికి పదును పెట్టిన శ్యామ్ బరిలో నిలిచిన 12 మందిని కాదని ఒక్కడే ఆ టెండర్ను సాధించాడు. ప్రభుత్వం 600 రూపాయలు ఒక్కో విద్యార్థికి ఇస్తామంటే ఈయన 200 రూపాయలకు ఇస్తామని చెప్పి ఆ టెండర్ కూడా దొంగ డాక్యుమెంట్లు చూపించి పొందినట్లు తెలిసింది. ఇక ఇక్కడితోనే ఆ శ్యామ్ నయ మోసాలు ఆగలేదు సుమా.. డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ అయినప్పుడు ఢిల్లీ యాప్ ద్వారా ఆచార్య యాప్ లో క్లాసులు ఇచ్చినట్టు చూపారు. వీరు చూపిన విద్యార్థులకు పోస్టులు రాకపోవడంతో డీఎస్సీలో టాప్ ర్యాంకులు పొందిన విద్యార్థులకు ముడుపులు ఇచ్చి, వారి ఫలితాలను డబ్బుతో కొని వీరే గతంలో యాప్ లో ఆన్లైన్ క్లాసులు పొందినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిని బురిడీ కొట్టించి అధికారుల ద్వారా టెండర్లు అడ్డదారిలో పొందడమే కాకుండా ఇప్పుడు తప్పుడు ఫలితాలు చూపి మరోసారి మంత్రిని మోసం చేసి బిల్లులు పొందుతూ విజయోత్సవ సభకు, ఈ మినిస్టర్ను గెస్ట్ గా పిలిపించి తన తప్పులను మోసాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడు శ్యామ్.

### మంత్రి లోకేష్ సీరియస్‌గా పరిగణిస్తే కటకటాల పాలు కాక తప్పదు..

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ తన శాఖ పట్ల ఎంత నిబద్ధతగా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి ఆయన శాఖకు ఎంతో వన్నె తేవడమే కాకుండా.. కూటమి ప్రభుత్వ మైలేజీని అమాంతం పెంచిన మెగా డీఎస్సీ విషయంలో శ్యామ్ చేసిన అతి పెద్ద అవినీతి భారీ కుంభ కోణం పట్ల మంత్రి లోకేష్ సీరియస్ గా పరిగణిస్తే కటకటాల పాలు కాక తప్పదని విద్యావేత్తలు మేధావులు విస్పష్టం చేస్తున్నారు. మరి మంత్రి లోకేష్ దృష్టి సాధిస్తారా..?



సమాజాన్ని విజ్ఞానం వైపు నడిపించే

# యుగకర్తలే గురువులు

- గుంటూరులో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు
- ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ప్రపంచంలోని అత్యున్నత స్థానాలను అధిరోహించేలా విద్యార్ధులను తీర్చదిద్దగల మహోన్నతమైన వారు విద్యనేర్పించే గురువులు అని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా తెలిపారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కళ్యాణమండపంలో జరిగిన గురుపూజోత్సవం 2025 వేడుకలలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాదు, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు గల్లా మాధవి, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చెర్మన్ మన్నవ మోహన కృష్ణ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరు సజీలా, జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుక తో కలసి పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధ కృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా డా. సర్వేపల్లి రాధ కృష్ణ డా.సర్వేపల్లి రాధ కృష్ణన్ దేశానికి ఎనలేని సేవలు అందించారని, ఆయన జన్మదినాన్ని దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటూ ఆయన స్ఫూర్తిని, అశయాలను గర్వంగా స్మరించుకుంటున్నామన్నారు. విద్యావంతులుగా తీర్చిదిద్దే గురువును తల్లి, తండ్రి తరువాత దేవుడు కంటే ముందుగా నమస్కారం తెలిపి గౌరవించే సంప్రదాయం మన దేశంలో ఉందన్నారు. గురువులు తరగతిగదులలో చేస్తున్న కృషి, ప్రోత్సహం వలనే సమాజంలో ఎంతో మంది ఉన్నత స్థాయిలో జీవిస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల కుటుంబం నుంచి వచ్చినందు వలనే తాను ఉన్నత మిగతా 3వ పేజీలో

# గురువులే సమాజ నిర్దేశకులు : ఎమ్మెల్యే నసీర్

- కూటమి ప్రభుత్వంలో గురువులకు సముచితస్థానం
- గురుపూజోత్సవ కార్యక్రమాల్లో తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గురువులే సమాజ నిర్దేశకులని, భావిభారతావని నిర్మాతలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలతోపాటు ఇతర స్కూల్స్ లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురువుల స్థానానికి తగిన గౌరవం తీసుకొచ్చామని తెలిపారు. యువనేత, మంత్రి నారా లోకేశ్ చేపట్టిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ద్వారా విద్యా వ్యవస్థలో నూతన శైలిని తీసుకొచ్చామన్నారు. చెప్పిన మాట చెప్పినట్టు అమలు చేసి డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో రివర్స్ పీఆర్సీ ఇచ్చి గురువులను అవమానించారని జగన్ పై మండిపడ్డారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను మందు దుకాణాల వద్ద కాపలా పెట్టారని విమర్శించారు. బయోమెట్రిక్ తోపాటు గురువులను వివిధ యాప్ లతో వేధించి విద్యార్థులకు చదువులను దూరం చేశారన్నారు. దీంతోపాటు డీఎస్సీ పేరిట నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు గురువుల స్థానానికి సముచిత స్థానం కల్పించామని స్పష్టం చేశారు.



# నరసరావుపేటలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం పట్టణంలోని 12వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే స్వయంగా శానిటేషన్ పనుల్లో పాల్గొని, రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట మున్సిపాలిటీని దేశంలోనే అత్యంత శుభ్రమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా సమిష్టి కృషితో పట్టణాన్ని ఆరోగ్యకరమైన, శుభ్రమైన పట్టణంగా మార్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, శానిటేషన్ సిబ్బంది, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

# జొన్నలగడ్డలో రైతులకు యూరియా కట్టల పంపిణీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలోని ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం వద్ద రైతులకు యూరియా మరియు డీఏపీ ఎరువుల కట్టలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. రైతులకు అవసరమైన యూరియా మరియు డీఏపీ ఎరువులను సకాలంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది శుక్రవారం జొన్నలగడ్డ గ్రామంలో రైతులకు ఎరువులను పంపిణీ చేయడం ద్వారా రైతాంగానికి మా ప్రభుత్వం అండగా నిలుస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, డాక్టర్ రాంప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు. రైతులు ఈ కార్యక్రమాన్ని స్వాగతించారు మరియు ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసించారు.

# కేఎన్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల కొండమోడులోని కె. ఎన్. ఆర్ విద్యాసంస్థలు నందు భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్ రావు అధ్యాపకులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి నుండి భారత రాష్ట్రపతిగా దేశం కి ఎంత సేవ చేసినారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ కుటుంబానికి ఆదర్శంవంతుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సాధినేని నరసింహారావు, సురేష్, చిన్నబోయిన శ్రీనివాసరావు, వీరాంజనేయులు, సోమశేఖర్, గోపికృష్ణ, యాకోబు,రాజ, కోనేటి ప్రసన్న, ఎస్.కె రజియా, డి. ఇందు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే నా లక్ష్యం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** "ప్రజాసమస్యల పరిష్కారమే నా లక్ష్యం" అనే నినాదంతో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రజాసేవలో తన నిబద్ధతను మరోసారి నిరూపించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఆయన ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, త్వరితగతిన పరిష్కారాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ఈ సమస్యలలో రోడ్ల మరమ్మతు, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, ఆరోగ్య సంబంధిత సేవలు, పింఛన్లు, రేషన్ కార్డులు వంటి అనేక అంశాలు ఉన్నాయి. ప్రతి సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు ఓపికగా విని, సంబంధిత శాఖల అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నరసరావుపేట నియోజకవర్గ ప్రజల సమస్యలను తీర్చడమే నా ప్రథమ కర్తవ్యం. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించడానికి నేను, నా బృందం కట్టుబడి ఉన్నాం. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రతి ఒక్కరి గొంతును విని, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన నియోజకవర్గంలో ప్రజలతో నేరుగా సంబంధం పెట్టుకుని, వారి సమస్యలను స్వయంగా పరిశీలించడం, అధికారులతో సమన్వయం చేసుకుని త్వరిత పరిష్కారాలు అందించడంలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



ప్రజలు ఎమ్మెల్యే చురుకైన వైఖరి, సమస్యల పట్ల సానుభూతి, త్వరిత స్పందనను మెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం, ప్రజాసేవలో డాక్టర్ చదలవాడ అరవింద బాబు యొక్క అంకితభావానికి, నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఆయన చూపిస్తున్న చొరవకు నిదర్శనంగా నిలిచింది. ఈ వేదిక ద్వారా నియోజకవర్గంలోని ప్రజలకు సమస్యల పరిష్కారంలో నూతన ఆశలు చిగురించాయి. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ, ప్రజలతో మరింత చేరువై, వారి సమస్యలను పరిష్కరించేందుకు డాక్టర్ అరవింద బాబు కట్టుబడి ఉన్నారని పార్టీ నాయకులు తెలిపారు.

# కార్లలో చోరీకి పాల్పడే దొంగ అరెస్ట్

**– రూ 6 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :**

పార్కింగ్ చేసిన కార్ల అద్దాలు రెప్పపాటులో పగలగొట్టి, ల్యాప్ ట్యాప్‌లు, నగదు, బంగారం దోచుకెళ్లిన హైటెక్ దొంగను గుంటూరు నల్లపాడు పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. అతని నుంచి రూ. 6 ల్యాప్టాప్లు, 11 గ్రాముల బంగారం, రూ. 2 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గొరిజవోలు గ్రామముకు చెందిన జంగం. బాజి చెడు వ్యసనాలకు బానిసగా మారాడు. ఈ నేపథ్యంలో పార్కింగ్ చేసిన కార్లలో చోరీలకు అలవాటు పడ్డాడు. యూట్యూబ్ ద్వారా కార్ల అద్దాలు ఎలా పగలగొట్టాలో తెలుసుకుని, దొంగతనాలు చేయడంలో ఆరితేరాడు. రెప్పపాటులో అద్దాలు పగలగొట్టి, కార్లలోని





విలువైన వస్తువులు దోచుకెళ్లడం మొదలుపెట్టాడు. ఇటీవల నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం నాలుగు కార్లలో చోరీ చేశాడు. సౌత్ డిఎస్పి భానోదయ పర్యవేక్షణలో సీఐ వంశీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిసి కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితుడు ఆచూకీ గుర్తించి అరెస్ట్ చేశారు. నల్లపాడు లో 04 కేసులు, నగరం పాలెం 03 కేసులు, పెదకాకాని 01 కేసు, పాత గుంటూరు 01 కేసు, అరండల్ పేటు 01 కేసు నమోదై ఉంది. ఇతనిపై నరసరావుపేట ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసులో నిందితుడు కాగా, ఇతనిపై రౌడీ షీట్ కూడా నమోదైనది. గత మూడు నెలలుగా జరుగుతున్న ఈ హైటెక్ దొంగతనాలకు నల్లపాడు పోలీస్ వారు ఎంతో చాకచక్యంగా ముగింపు పలికారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో విశేష కృషి చేసిన నల్లపాడు సీఐ వంశీధర్, సీసీఎస్ సీఐ అనురాధ, ఎస్సై చల్ల.వాసు, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుళ్లు సాంబశివరావు, బిక్షు నాయక్, మస్తాన్ తదితరులు, వారికి దిశానిర్దేశం చేసిన సౌత్ డిఎస్పీ భానోదయని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ నూతన కార్యవర్గం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టేరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా పరిషత్ యూనిట్ కు జరిగిన ఎన్నికలలో నంబూరి నిర్మలా భారతి ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో ఆమె ఎంపికయ్యారు. ఎన్నికల అధికారి గా డి రామకోటగా వ్యవహరించారు. శివరామయ్య జనరల్ సెక్రటరీ, కూచిపూడి మోహన రావు అసోసియేట్ ప్రెసిడెంట్, పి. శామ్యూల్ పాల్ వైస్ ప్రెసిడెంట్, పి. నాగ భూషణం ఆర్గనైజింగ్, సెక్రటరీ కె. లక్ష్మణ్ రాజు, జాయింట్ సెక్రటరీ గుంటుపల్లి శ్రీనివాస రావు, ట్రెజెరర్ గా జిల్లా కౌన్సిల్ మెంబెర్స్ గా ఎస్. కె నయీమ్ కె. అవినాష్, మున్నంగి శ్రీనివాస రావు, డి. వినీత్ . మహిళా కోటా క్రింద టి. ఉషా దేవి ల ను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు . ఎన్నికల అధికారి గా




పరిశీలకులుగా ఎ.ఓ కె. విద్యా సాగర్ రెడ్డి వ్యవహరించారు.

# సాదాసీదాగా వినాయక నిమజ్జనం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో 19 వ వినాయక చవితి ఉత్సవాలను హంగులు ఆర్భాటాలు లేకుండా సాదా సీదాగా వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్ సర్కిల్ కమిటీ సభ్యులు తెలిపారు. కుల మతాలకు అతీతంగా నిర్వహించే కార్యక్రమంలో 5 వ రోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు, 8 వ రోజు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జల్ది అనిల్ కుమార్, అభయ్



ఫౌండేషన్ చైర్మన్ బండి శివల ఆధ్వర్యంలో 3 వేల మందికి అన్నదానం స్వయంగా వడ్డించినట్లు పేర్కొన్నారు. 10వ రోజు నిమజ్జనం కార్యక్రమంలో ఎటువంటి బాణసంచార, తీన్మార్, డీజే బాక్సులు, మేళ్ళ తాళాలు లేకుండా నిమజ్జనం తెలుగువారి సాంప్రదాయ అనుగుణంగా విద్యుత్ కాంతులతో వినాయక నిమజ్జన నిర్వహించినట్లు పేర్కొన్నారు. వాటికి అయ్యే ఖర్చు పంజాబ్ రాష్ట్రంలో వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన వారికి సహాయార్థం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ద్వారా అందజేయనున్నట్లు విఘ్నేశ్వర ఫ్రెండ్ సర్కిల్ కమిటీ వారు తెలిపారు. మాకు అండగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జల్ది అనిల్ కుమార్, అభయ్ ఫౌండేషన్ చైర్మన్ బండి శివ, పులివర్తి శ్రీనివాస్, పులివర్తి సదాశివరావు, పరిహార ఇండస్ట్రీస్ ముల్ చంద్ లను కలసి తమ ఆలోచనలు తెలుపుగా వారు అందుకు సమ్మతించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుభాని, బాబు, నాగరాజు, సాహేబా, సోమయాజులు, సాధిక్,మౌళి, చరణ్, ఉదయ్ వర్ధన్ రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని విజ్ఞానం వైపు నడిపించే యుగకర్తలే గురువులు

(మొదటి పేజీ తరువాయి)

స్థాయి పదవులను సాధించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యాప్రమాణాలు మెరుగుదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో అన్నిరకాల మౌళిక సౌకర్యాల కల్పనతో పాటు, డిజిటల్ బోర్డులపై నాణ్యమైన విద్యను బోదిస్తున్నారన్నారు. విద్యాప్రమాణాలు మరింత మెరుగుపర్చేలా పూర్తి స్థాయిలో ప్రణాళికలు అమలు చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు స్వీకరిస్తున్నవారికి, ఇతర ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధ కృష్ణన్ విద్యారంగంలో చేసిన విశేష కృషి కి గుర్తింపుగా ఆయన జన్మదినోత్సవాన్ని దేశావ్యాప్తంగా ఉపాధ్యాయదినోత్సవంగా జరుపు కుంటు గురువులను గౌరవించుకోవటం జరుగుతుందన్నారు. సమాజ అభివృద్ధిలో గురువులు తరగతి గదులలో భావిభారత పౌరులైన విద్యార్ధులను తీర్చిదిద్దన విధానమే కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రకాశం జిల్లాలో మారుమూల కుగ్రామానికి చెందిన తనని ఐఎఎస్ స్థాయి అధికారిగా ఎదగటానికి తనకు విద్యనేర్పిన గురువులే కారణం అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో విద్యావ్యవస్థ బలోపేతంకు అనేక విప్లవాత్మకమై మార్పులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అత్యధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో విద్యాబోదన జరిగేలా పూర్తి స్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లోను మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం తరుపున ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాదు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధ కృష్ణన్ అశయాలను, అలోచనలు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు స్పూర్తిగా తీసుకోవా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే నిరుపేద విద్యార్ధులను సమర్ధవంతమైన పౌరులుగా తీర్చదిద్దటంలో గురువుల పాత్ర కీలకమైందన్నారు. సమాజానికి ఉన్నతమైన వ్యక్తులను అందించేలా ఉపాధ్యాయులు తరగతిగదులలోనే పునాదులు వేసేలా విద్యాబోదన చేయాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి సమాజానికి అవసరమైన ఉన్నతమైన వృత్తి అని, విజ్ఞానవంతమైన, అసమానతలు లేకుండా సరైన పద్ధతిలో సమాజాన్ని నడిపించాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందరి మంచికోరే ప్రభుత్వమని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యాబోదన జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో విద్యావ్యవస్థ మెరుగ్గా ఉందని, రాష్ట్రంలో మరింతగా విద్యాప్రమాణాలు పెరిగేలా ఉపాధ్యాయలు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులకు గౌరవం పెంపొందించేలా అవసరమైన అన్ని కార్యక్రమాలను బాధ్యతగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.



శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ జ్ఞాన జ్యోతులు వెలిగించి అజ్ఞాన అంధకారాల నుంచి విజ్ఞానం వైపు నడిపించే సమాజరూపకర్తలే విద్యనేర్పే గురువు అన్నారు. అందువలనే గురువు భగవంతుడుకంటే ముందు పూజ్యనీయులని పురాణాల్లో ఉందన్నారు. ఎంత ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తి అయిన తనకు విద్యనేర్పిన గురువును జీవితాంతం గుర్తుంచు కుంటారన్నారు. నేటి అధునిక యుగంలో సక్సెస్ అనే పరుగులో విద్యార్ధులతో పాటు గురువులు ఒత్తిడికి గురి అవుతున్నారన్నారు. సమాజంలో స్థితిగతులను మర్చే అంశాల్లో ఉపాధ్యాయులు అందించిన సూచనలను అమలుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర టెక్నలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ సమాజగతిని మార్చేలా భావిభారత పౌరులకు మంచి,చెడులు తెలిపి సన్మార్గంలో నడిపించి ఉన్నతస్థాయిలో రాణించేలా గురువులు తీర్చిదిద్దుతారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు విద్యార్ధులకు నాణ్యమైన విద్యను బోదిస్తున్నారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుక మాట్లాడుతూ తత్వవేత్త, విద్యావేత్త అయిన డా.సర్వేపల్లి రాధ కృష్ణన్ ఉపాధ్యాయుడు నుంచి అంచెలంచెలుగా ఎదిగి దేశంలోనే అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని చేపట్టారని, అందువలన ఆయన జన్మదినాన్ని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటూ గురువులను గౌరవించుకోవటం జరుగుతుందన్నారు. గురువు ద్వారానే జీవితంలో ఉన్నతమైన స్థానాలు అధిరోహించటం సాధ్యం అవుతుందన్నారు. విద్యార్ధులకు ప్రాధమిక విద్యే భవిష్యత్తుకు పునాది అన్నారు. మన ప్రభుత్వం ప్రాధమిక స్థాయి నుంచే అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో విద్యను బోదించేలా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తుందని, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రధానోపాధ్యాయులు 09 మందిని, స్కూల్ అసిస్టెంట్ టీచర్లు 20 మందిని, సెకండరీ గ్రేడ్ టీచర్లు 25 మందిని మొత్తం 54 మందిని ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ఎంపిక చేయటం జరిగిందన్నారు.

నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరు సజీలా మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధ కృష్ణన్ విద్యారంగానికి, దేశానికి చేసిన ఎనలేని సేవలకు గాను ఆయన జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటు ఆయన ఆలోచనలు, అశయాలతో ఉపాధ్యాయులు స్పూర్తి పొందుతున్నారన్నారు. సమాజంలో విద్యార్ధులను ఉత్తమ పౌరులుగా తీర్చదిద్దటంలో గురువుల పాత్ర కీలకమైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు ఉత్తమ ప్రమాణాలతో విద్యాబోదన చేసేలా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాదు, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు గల్లా మాధవి, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చెర్మన్ మన్నవ మోహన కృష్ణ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరు సజీలా, జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుక ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని వేదికపై ప్రత్యేక అసనంపై కూర్చోపెట్టి, శాలువ, మెమోంటో, ప్రసంశ పత్రం, గిఫ్ట్ బాక్స్‌తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓలు శాంతకుమారి, ఏసురత్నం, ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రవక్త బోధనలు ఆచరణీయం : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మిలాన్ నబీ పండుగ సందర్భంగా శుక్రవారం గుంటూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వందల సంఖ్యలో ముస్లిం సోదరులతోపాటు ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలతో కలిసి ఇస్లామిక్ ప్రవచనాలు పలికారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ శాంతి, కరుణ, ప్రేమతత్వాన్ని మిలాన్ నబీ బోధించారని తెలిపారు. నబీ బోధనలు ఆచరించడం ద్వారా మహోన్నత జీవితాన్ని పొందవచ్చని చెప్పారు. సమాజంలో తోటి వ్యక్తుల పట్ల కరుణ కలిగి ఉండాలన్నారు. మన సంపాదనలో పేద వారికి తోచినంత సాయమందించాలని, ఇది దేవునికి ప్రియమైన కార్యమని వివరించారు. ఏ సమయంలోనైనా సత్యవాక్యమే మనల్ని కాపాడుతుందని, దీనికి పిల్లలకు చిన్నవయసు నుంచే బోధించాలని సూచించారు. శత్రువులను సైతం క్షమించే గుణాన్ని కలిగి ఉన్నప్పుడే శాంతి స్థాపన సాధ్యమని, ఈ విషయాన్ని అందరూ ఆచరించాలని చెప్పారు.



## ప్రజల భాగస్వామ్యంతోనే నగరాభివృద్ధి

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నగరాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. 300 వద్ద డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా రైల్వే అధికారులు మార్కింగ్ చేసిన ప్రాంతాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ స్థానిక నివాస్థితులతో మాట్లాడారు. నగరంలోని మూడు వంతెనల వద్ద డ్రెయినేజీ నిర్మాణానికి రైల్వే అధికారులు మార్కింగ్ చేశారని తెలిపారు. సుమారు రెండు దశాబ్దాలకు పైగా రైల్వే స్థలంలో నిరుపేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, రైల్వే అధికారులు 21 మీటర్ల వరకు డ్రైనేజీ నిర్మాణానికి అవసరమని మార్కింగ్ చేశారని వివరించారు. అయితే పేదలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా సాధ్యమైనంత వరకు నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డ్రైనేజీ నిర్మాణంలో తక్కువ స్థలం తీసుకునేలా రైల్వే అధికారులతో కూటమి నేతలు సంప్రదింపులు చేస్తున్నామని అన్నారు. నిర్వాసితులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తున్నామన్నారు. అభివృద్ధితోపాటు ప్రజా సమస్యలను తాము పూర్తిగా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. అధికారులు డ్రైనేజీ నిర్మాణంలో సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

## జనసేనలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** 54 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కండేపల్లి రాము జనసేన పార్టీ సిద్దాంతాలు నచ్చి శుక్రవారం ఆ పార్టీలో చేరారు. ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు శిఖా బాలకోటేశ్వర రావు, చట్టాల త్రినాథ్ , నగర ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్ కుమార్, నగర కార్యదర్శి జినగం మల్లేశ్వరి, అందే వెంకటేశ్వర్, బోడుపల్లి రాధాకృష్ణ , 55వ డివిజన్ ప్రెసిడెంట్ కొడిదేటి కిషోర్ ,,5 వ వార్డు అధ్యక్షులు సలామ్ ,54వ డివిజన్ జనసేన పార్టీ నాయకులు ఎడ్ల రాము చంద్రశేఖర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజేతగా ప్రజాకవి దర్శి శేషారావుకు ప్రశంసాపత్రం



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** విశ్వ సాహితీ కళావేదిక వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ–మట్టి గణపతి అనే అంశంపై కవిత పోటీలు నిర్వహించారు. పోటీలలో పెదకూరపాడు కు చెందిన ప్రజాకవి దర్శి శేషారావు విజేతగా నిలిచారు. అతనికి ప్రశంసా పత్రాన్ని అందించారు. సాహిత్య రంగంలో ఇప్పటికే ఆయన పలు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఆయనను జిల్లా డోమా పిడి, జిల్లా డి ఎ వో, ఏడిఏ, జిల్లా, రాష్ట్ర అధికారులు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా విశ్రాంత మేనేజర్ కేఎల్ రాజు, వివిధ శాఖల మేనేజర్లు, తహసిల్దార్ ఎన్ ధనలక్ష్మి ఎండిఓ సోమయాజులు, క్రోసూరు మార్కెట్ మాజీ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్రావు, వివిధ విద్యాసంస్థల అధినేతలు, వివిధ శాఖల అధిపతులు, సాహితీవేతలు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు అభినందించారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో టీచర్స్ డే వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై, నియోజకవర్గంలోని విద్యాబోధన రంగంలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్యను ప్రత్యేకంగా సన్మానించారు. అలాగే నియోజకవర్గంలోని పలువురు మహిళా ఉపాధ్యాయులను కూడా శాలువాలు, స్మారక చిహ్నాలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తమ సేవలకు గుర్తింపుగా స్వీకరించినందుకు సంతోషం వ్యక్తం చేశారు టీచర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ భారత తొలి ఉపరాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు. ఆయన 1888 సెప్టెంబర్ 5న జన్మించారని, విద్యారంగంలో ఆయన చేసిన కృషి అనన్యమైనదని అన్నారు. కలకత్తా, ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్‌గా పనిచేసిన రాధాకృష్ణన్, తన ఉపన్యాసాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్య యొక్క ప్రాముఖ్య తను చాటారని వివరించారు. 1962లో రాష్ట్రపతిగా ఉన్న సమయంలో ఆయన జన్మదినాన్ని టీచర్స్ డేగా జరుపుకోవాలని సూచించిన సంగతిని గుర్తు చేశారు. ఈ రోజు ఉపాధ్యాయులను సమాజ రూపకర్తలుగా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వారిగా గౌరవించే సందర్భమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాసంస్థల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం ఉపాధ్యాయులకు స్ఫూర్తినిచ్చేలా, వారి సేవలను గౌరవించేలా జరిగింది.

# తురకపాలెం ను సందర్శించిన ఆరోగ్య శాఖ మంత్రి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**

గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామాన్ని ఆరోగ్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే డా. బి.రామాంజనేయులుతో కలిసి సందర్శించారు. ఇటీవల గ్రామానికి చెందిన సుమారు 26 మంది అకాల మరణం పొందారు. ఈ సందర్భంగా మృతుల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనుమానిత మరణాల కేసులు నైపథ్యంలో గ్రామాన్ని సందర్శించారు. ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అలాగే.. గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్తు రకపాలెంలో వరుస మరణాల పై పరిశీలన చేశారు. బర్కోల్డేరియా సూడోమల్లై అనే బ్యాక్టీరియా వల్ల జ్వరాలు వచ్చి కొందరు మరణించారు. మెలియాయిడోసిస్ అనేది చాలా అరుదైన వ్యాధి. శరీరంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇబ్బందులు వస్తాయి. యాంటి బయాటిక్ ద్వారా వారికి జబ్బు తగ్గించవచ్చు. జ్వరాలు ఉన్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించారు. అనారోగ్యం బారిన పడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరణించిన వారి కుటుంబాలకు పరిహారం విషయం ఆలోచిస్తున్నాం. కేవలం తాగు నీటి ద్వారా బ్యాక్టీరియా వ్యాపించదు. అరుదైన వ్యాధి కాబట్టే మనం గుర్తించడం లో ఆలస్యం జరిగింది. వ్యాధికి సంబంధించిన పరీక్షల ఫలితాలు రావటానికి ఎక్కువ సమయం పడుతుంది అన్నారు.

# కొప్పర్రు గ్రామానికి వినాయక నిమజ్జనం శాపమా ?

**– పార్టీల్లో చిచ్చు**
**– రేషన్ షాపు అడిగినందుకు బైక్, ఇంటికి నిప్పు పెట్టిన దుండగులు**
**– ఇందులో వైసీపీ ప్రమేయం లేదన్న బాధితులు**

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం లోని పెదనందిపాడు మండలంలోని కొప్పర్రు గ్రామానికి వినాయక నిమజ్జనం రోజున ఇళ్లకు నిప్పు పెట్టె ఆనవాయితీ వెంటాడుతూనే ఉన్నది. సంఘటన వివరాల్లోకి వెళితే గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత గ్రామానికి చెందిన చింతా వసంతరావుకు చెందిన బైక్ బజాజ్ సీటీ 100 కు దుండగులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు, అంతటితో ఆగకుండా ఇంటికి కూడా పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. పొగలు వ్యాపించడం తో మెలుకువ వచ్చిన వసంతరావు భయంతో కేకలు వేయడంతో ఇళ్ల పక్కల వాళ్ళు వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు ఏర్పడిన సమయంలో ఇంటి పక్కల వాళ్ళు వచ్చి మంటలను అర్పివేశారు. ఈ సంఘటన గురించి బాధితులు వసంతరావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా పై ఎవరికీ కక్షలేదని, మేము అందరితో కలిసి బాగానే ఉంటామని, మాకు ఇక్కడ ఎవరిపై అనుమానం లేదని చెప్పారు. నేను టీడీపీ పార్టీలో క్రియాశీలంగా ఉంటానని, బూత్ కన్వీనర్ గా కూడా ఉన్నానని, టీడీపీ పార్టీ గెలిచిన తర్వాత పార్టీ నాయకులు నీవు పార్టీ కోసం కష్టపడ్డావు, నీకు మేము న్యాయం చేస్తాము, నీకు రేషన్ షాపు ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేర్చాలని పలు మార్లు లోకల్ నాయకులును, స్థానిక శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు వద్దకు వెళ్ళమని, అయన కూడా నీకు ఇస్తామని చెప్పారని, స్థానిక తహసీల్దార్ ఈ విషయం గురించి చెప్పారని, అప్పటి నుండి రేషన్ షాపు కోసం తిరుగుతున్నామని, అది కక్ష కట్టిన కొంతమంది దీనికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రేషన్ షాపు అడిగినందుకు ఈ ఘటనకు పాల్పడ్డారని, ఆ సమయంలోని ఇంటిలో నా భార్య యల్లమ్మ, కుమారుడు అర్జున్ మాత్రమే ఉన్నామని, స్థానికులు మంటలను అర్పకపోతే మేమంతా చనిపోయేవాళ్ళమని వారు తెలియజేసారు. ఇందులో వైసీపీ వాళ్ళ ప్రమేయం ఏమి లేదని, ఇది కేవలం రేషన్ షాపు రాకుండా మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేసి, రేషన్ షాపు అడగకుండా చేయడం కోసమే ఇందుకు పాల్పడ్డారని చెప్పారు.





ఈ గ్రామంలో 21-09-2021 న వినాయక నిమజ్జనం రోజున ఊరేగింపు కార్యక్రమంలో అప్పటి మాజీ జటీపీసీ గా ఉన్న బత్తిని వేణుగోపాల్ ఇంటి వద్ద జరిగిన సంఘటన ఇరు వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. అప్పటి నుండి వినాయక చవితికి పోలీస్‌లు అనుమతులు ఇవ్వలేదు. గ్రామంలో అప్పటి నుండి పోలీస్ పహారాలో ఉన్నది. గ్రామంలో ఇరు వర్గాల మధ్య అప్పుడు ఉన్న ఎస్ఐడి అశోక్ గ్రామంలో శాంతికమిటీ వేయాలని, ఇరు వర్గాల మధ్య రాజీ చేశారు. ఆ గ్రామంలో అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి రాజకీయ వివాదం లేదు. ఆ గ్రామంలో మళ్ళీ ఇప్పుడు వినాయక నిమజ్జనం రోజున ఇలాంటి సంఘటన జరగడంతో, ఇటువంటి ఘటనలు పునరావృత్తం అవుతాయని, రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామం లో రెండు రోజుల క్రితమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల్లో దాగి ఉన్నా రహస్యం ఏమిటా అని పోలీస్ లు విచారణ చేస్తున్నారు, వాటి పై స్పష్టత వస్తే వస్తే గాని వారు ఏమి చెప్పలేము అని పోలీస్ లు తెలిపారు.

# రాష్ట్ర సంగీత నాటక అకాడమీ డైరెక్టర్ మాగంటి శాస్త్రికి సన్మానం

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక రానలింగేశ్వర పేటలోని బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర సంగీత నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన బ్రాహ్మణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి మాగంటి వెంకట సుబ్రహ్మణ్య రత్నాకర శాస్త్రి ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా సేవా సమితి అధ్యక్షులు కొమ్మమూరి కాశీ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయంగా బ్రాహ్మణ్యానికి తగిన గుర్తింపు గౌరవం ఇచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ కు బ్రాహ్మణ సేవా సమితి తరఫున హృదయపూర్వక ధ్యవాదములు తెలియచేశారు. కళల కణాచి అయిన తెనాలి నాటక రంగానికి, సంగీత, సాహిత్య, కళా రంగాలకు ఎందరో పెద్దలు తెనాలి కి పేరు తీసుకువచ్చారని అన్నారు. అటువంటి తెనాలికి చెందిన మాగంటి శాస్త్రి కి నాటక రంగ డైరెక్టర్ పదవి లభించటం ఆనందదాయకమని అన్నారు. అతి త్వరలో మాగంటి శాస్త్రి తెనాలి లో ని బ్రాహ్మణ ప్రముఖుల ఆధ్వర్యంలో భారీ సన్మాన సభ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భం గా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ హిందీ టీచర్ కరవది సరస్వతిని సేవా సమితి ఘనంగా సత్కరించింది. సరస్వతి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా గా సేవా సమితి వారిచే సత్కారం పొందటం మరిచిపోని మధుర సంఘటనగా అన్నారు. విద్యార్థులు అందరూ తప్పని సరిగా హిందీ నేర్చుకోవాలని, దేశంలో ఎక్కడ ఉద్యోగం వచ్చినా హిందీ భాష వచ్చి ఉంటే వారి జీవితం హ్యాపీ గా ఉంటుందని అన్నారు. పిల్లలు అందరూ కూడా తల్లి తండ్రుల మాట వినాలని, పిల్లల భవిష్యత్ కి బంగారు బాట వేసేది వారి తల్లి దండ్రులే అని అన్నారు. కార్యక్రమంలో సేవాసమితి శ్రేయోభిలాషి గుమ్మడి రవీంద్ర బాబు, డైరెక్టర్ మాగంటి శాస్త్రి లను ఘనం గా సన్మానించారు. కార్యక్రమం లో సేవా సమితి గౌరవాధ్యక్షులు పెద్దిరాజు సత్యనారాయణ, సలహాదారు త్రిపురారిభట్ల దత్తు, ఉపాధ్యక్షులు, శ్రీనివాస్, విష్ణుభట్ల మణి కిషోర్, తూములూరు రాజా ఫణింద్ర, కార్యవర్గ సభ్యులు అద్దేపల్లి మాధవ శాస్త్రి, దావులూరి శ్యాం సుందర్ శర్మ, లక్కరాజు లక్ష్మణరావు, కొమ్మమూరు కీర్తి, తదితరులు పాల్గొన్నారు. తొలుత పోతావఝుల పురుషోత్తమ శర్మ స్వాగతం పలుకగా, మన్నెపల్లి ఆదిశేషగిరి రావు వందన సమర్పణ చేశారు.




# ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ రామారావుకు సన్మానం



**మాచవరం, మేజర్ న్యూస్ :**

ఏపీ స్టేట్ అగ్రికల్చరల్ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ యామని రామారావును టిడిపి మండల నాయకులు గ్రామ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యామాని రామారావు మాట్లాడుతూ ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. నా బాధ్యతను నిర్వహిస్తూ రైతులకు సేవ చేయడానికి డైరెక్టర్ పదవి ఇవ్వటం జరిగిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గురువారం కలిసి సన్మానించిన మాచవరం సొసైటీ పర్సన్ బూరె సైదా(పిన్నెల్లి) టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## నేడు మాచవరంలో విద్యుత్ అంతరాయం : ఏఈఈ భగవాన్ నాయక్

**మాచవరం, మేజర్ న్యూస్ :**

మాచవరం సబ్ స్టేషన్ లో 11 కెవి ట్రాన్స్‌ఫారములు మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మాచవరం మండలం భగవాన్ నాయక్ ఎల్ ఐ విజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మాచవరం మరియు గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో ఈ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు విద్యుత్ వినియోగదారులు దయచేసి తమ సిబ్బందికి సహకరించాలని ఏఈఈ భగవాన్ నాయక్ కోరారు.



## వినాయకుడికి ప్రత్యేక పూజలు : జడ్పిటిసి కోటయ్య

**మాచవరం , మేజర్ న్యూస్ :**

మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా 9వ రోజు యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాధునికి పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా కోటయ్య ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం నిమజ్జనా కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుని దయతో రైతులకు పంటలు బాగా పండాలని అందరూ బాగుండాలని పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా కోటయ్య కోరారు ఈ కార్యక్రమంలో మొర్జంపాడు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్ లో
# ఘనంగా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానవంతుడిగా తీర్చిదిద్దే క్రమంలో గురువుల పాత్ర ఎనలేనిదని శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ కావూరి సాయికుమార్, డైరెక్టర్ ఆవుల మంద బ్రహ్మయ్యలు కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి జ్యోతిప్రజ్వలన చేసి, పూల మాలలతో ఘన నివాళులర్పించారు. విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి చిత్రపటాలను చేతబూనారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, డైరెక్టర్లు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి సేవలను కొనియాడారు. ప్రతి ఉపాధ్యాయుడూ సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భారత తొలి ఉప రాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా పనిచేయటమేకాక, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాల్లో ఆయన చూపిన ప్రతిభ దేశానికి గర్వకారణమన్నారు. ప్రతి ఉపాధ్యాయుడూ ఎంతో బాధ్యతగా మెలిగి, ప్రతి విద్యార్థినీ, దేశ సంపదగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. గురువులు చూపిన మార్గంలో ప్రతి విద్యార్థి పయనించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల అభివృద్ధి అనది ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు సత్ప్రవర్తనకు మారుపేరుగా నిలిచి సమాజాన్ని నడిపించే గురుతర బాధ్యతలు నిర్వర్తిస్తారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు నిర్వహించి, పలు రకాల పోటీలలో విజేతలైన ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానోత్సవం జరుగగా, పాఠశాలలో విద్యార్థులందరూ ఓటింగ్ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఎన్నుకోగా వారికి కూడా ఘన సత్కారం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు స్వీట్లు, పండ్లు పంచి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయగా వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుల ప్రసంగాలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. వేడుకలలో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యంలో సంజీవని.. అందరికీ ఆరోగ్య బీమా : చీఫ్ విప్ జీవీ

### – దేశానికే ఆదర్శం కానున్న ఏపీ క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్: జీవీ ఆంజనేయులు
### – రైతుల ముసుగులో యూరియాపై జగన్, వైసీపీ దుర్మార్గపు ఫేక్ ప్రచారం: జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకుని వస్తున్న యూనివర్సల్ హెల్త్ పాలసీ పేదల పాలిట సంజీవని కానుందని తెలిపారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. డబ్బు లేక చికిత్సలు అందుకోలని పరిస్థితుల్లో ఇకపై ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఇకపై ఉండవి, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెడుతున్న క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ దేశానికే ఆదర్శంగా అవుతుందన్నారు. సుమారు 1.63కోట్ల కుటుంబాలు, 5కోట్లమంది ప్రజలకు ప్రయోజనం అందించనున్న అందరికీ ఆరోగ్య బీమా 100శాతం గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. రూ.25 లక్షల వరకు పరిమితి ఉండడం వల్ల ఇకపై ఖరీదైన వైద్య సేవలకు కూడా ఎవరు భయపడాల్సిన పరిస్థితి ఉండదన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. చిన్న జ్వరం నుంచి గుండె ఆపరేషన్లు, డయాలసిస్, కేన్సర్ చికిత్సల వరకు నూతన విధానంలో విస్తృత కవరేజీ అందిస్తారని, ఓ కుటుంబానికి అవసరమయ్యే దాదాపు అన్ని రకాల వైద్యులు ఇకపై ఉచితంగా లభిస్తాయని తెలిపారు. రాష్ట్రం మొత్తం దాదాపు 2,493నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 3,257పైగా వైద్య సేవలు రూపాయి ఖర్చు పెట్టకుండానే అందుతాయన్నారు. ఆస్పత్రుల్లో చేరిన 6 గంటల్లోనే క్యాష్‌లెస్‌కు అనుమతులు ఇవ్వడంతో జాప్యం లేకుండా సేవల అందుబాటులోకి రానున్నాయని అన్నారు. వైద్య ఖర్చుల భారం మోయలేక అప్పులపాలవుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ పథకం అతిపెద్ద ఊరటనిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కూటమి తరపున చెప్పి నవే కాక కొత్త పథకాలను కూడా ప్రభుత్వం అందిస్తోందనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. అధికారంలోకి వచ్చింది మొదలు ఇంత మంచి పనులు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై బురదజల్లడమే జగన్, వైకాపా పనిగా పెట్టుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇకనైనా తీరు మార్చుకోవాలని హితవు పలికారు. రైతుల ముసుగులో యూరిపై వారు చేస్తున్న ఫేక్ ప్రచారాల్ని ఎవరు నమ్మడం లేదన్న జీవీ అవసరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, కేంద్రం కూడా సహకరిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం అదనంగా 53వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసిందని... ఆ నిల్వలు రైతులకు చేరేలోపు రాజకీయ లబ్ది కోసం జగన్, వైకాపా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు.


## వృద్ధులకు సహాయం చేసిన దాసరి కోటేశ్వరరావు



**విడికొండ మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం అప్పాపురం sc కాలనీ లో తూమాటి నాగయ్య, పూన్నమ్మ దంపతులు 70 సంవత్సరాల వృద్ధులు అన్నానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. అరుంధతి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 kg లు బియ్యం నిత్య అవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుంధతి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ద్వారగ గత 15 సంత్సరాలనుండి స్కూల్ పిల్లలకు పుస్తకాలు, పలకలు, ఇల్లు కాలిపోయిన వారికి బట్టలు, బియ్యం, నిత్య అవసర సరుకులు ఇవ్వటం జరిగింది అని అన్నాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ సంఘం ఉప అధ్యక్షులు గర్నెపూడి ఈశ్వరయ్య, సెక్రటర్ కట్టేంపూడి భర్ణ, ఈ సంఘం జాయింట్ సెక్రేటరు శిఖ రామయ్య, దారివేముల దాసు,శిఖ కోటేశ్వరరావు, నాలేగపల్లి నాగయ్య, పెదిటి బాల, పత్ర లింగయ్య, పత్ర రాంబాబు,దాసరి జాను తరితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా అడిగోప్పల శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయ తలుపులు మూసివేత



**దుర్గి మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని అడిగోప్పల గ్రామంలో వెలసి, భక్తుల ఆరాధనకు కేంద్రంగా నిలిచిన నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయమును ఆదివారం సంభవించనున్న చంద్రగ్రహణం సందర్భంగా ప్రత్యేక ఆచార వ్యవహారాలు నిర్వహించనున్నారు. ఆలయ అధికారులు సూచించిన ప్రకారం, ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి ఆలయ తలుపులు మూసివేయబడతాయి. గ్రహణం విడిచిన తరువాత సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించి ఆలయాన్ని తిరిగి భక్తుల దర్శనార్థం తెరవనున్నారు అని ఆలయ అధికారులు తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా దేవాలయ తలుపులు మూసి వేయబడతాయి అన్న విషయాన్ని గ్రామస్తులు, భక్తులు అందరూ ముందుగానే గమనించి, తమ దర్శనాల కోసం అనుకూల సమయాల్లో రావాలని ఆలయ ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

## ప్రవక్త బోధనలు ఆచరణీయం

### – కరుణ, ప్రేమతత్వం కలిగి ఉండాలి



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :**

మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మిలాన్ నబీ పండుగ సందర్భంగా శుక్రవారం గుంటూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వందల సంఖ్యలో ముస్లిం సోదరులతోపాటు ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలతో కలిసి ఇస్లామిక్ ప్రవచనాలు పలికారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ శాంతి, కరుణ, ప్రేమ తత్వాన్ని మిలాన్ నబీ బోధించారని తెలిపారు. నబీ బోధనలు ఆచరించడం ద్వారా మహోన్నత జీవితాన్ని పొందవచ్చని చెప్పారు. సమాజంలో తోటి వ్యక్తుల పట్ల కరుణ కలిగి ఉండాలన్నారు. మన సంపాదనలో పేద వారికి తోచినంత సాయమందించాలని, ఇది దేవునికి ప్రియమైన కార్యమని వివరించారు. ఏ సమయంలోనైనా సత్యవాక్యమే మనల్ని కాపాడుతుందని, దీనికి పిల్లలకు చిన్నవయసు నుంచే బోధించాలని సూచించారు. శత్రువులను సైతం క్షమించే గుణాన్ని కలిగి ఉన్నప్పుడే శాంతి స్థాపన సాధ్యమని, ఈ విషయాన్ని అందరూ ఆచరించాలని చెప్పారు.

## మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

### – డాక్టర్ కొల్లి కృష్ణ చైతన్య




**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు డాక్టర్ కొల్లి కృష్ణ చైతన్య డాక్టర్స్ ప్లాజా పాలి క్లినిక్ హాస్పిటల్స్ అరండల్ పేట నరసరావు పేట.

## విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయులు కృషి అభినందనీయం

### – దివ్యాంగులైన విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం
### – జొన్నలగడ్డ విజయ్ కుమార్

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇరువురు విశ్రాంత దివ్యాంగుల ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో, వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు విశ్రాంత దివ్యాంగ ఉపాధ్యాయులైన యనమాల ప్రభాకరావు, షేక్. మహబూబ్ తమ వంతుగా కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ఇరువురు విశ్రాంత దివ్యాంగుల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుట్టుకతో అంగవైకల్యం ఉన్నప్పటికీ వాటిని అధికమించి ఉపాధ్యాయ వృత్తి లో ఎంతోమందిని విజ్ఞాన శిల్పాలుగా తయారు చేశారని కొనియాడారు. విశ్రాంత ఉపాధ్యాయులు కేబీఆర్జే ప్రసాద్, రంగారెడ్డి, జెపిఎస్. శాస్త్రిలు ప్రసంగించారు. అనంతరం ఇరువురు దివ్యాంగుల ఉపాధ్యాయులను పలువురు ఘనంగా సన్మానించి డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కారుమంచి గంగరాజు, కొరబండి ఆంథోనీ, రాబర్ట్, షేక్. సుభాని, కరిముల్లా, సరికొండ రమాదేవి పాల్గొన్నారు.



# వివిఐటి విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన జర్మనీ బృందం



పెదకాకాని మేజర్ న్యూస్ :

జర్మనీలోని అతి పెద్ద నైపుణ్యశిక్షణా సంస్థ డెక్రా ఆకాడమీ ప్రతినిధులు మరియు రాష్ట్ర నైపుణ్య కార్యక్రమాలను మెరుగుపరచడానికి మరియు యువతకు ప్రపంచ ఉపాధి అవకాశాలను సులభతరం చేసేందుకు గాను ఎంపిక కాబడ్డ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు (అంతర్జాతీయ నైపుణ్య మరియు ఉద్యోగ కల్పన) సీతాశర్మాతో కలసి వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలాజికల్ యూనివర్సిటీను సందర్శించారు. వివిఐటి విశ్వవిద్యాలయంలోని సీమన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని సందర్శించి, ఈ బృందానికి విద్యార్థులకు అందించు శిక్షణ గురించి సీమన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ డా? రావెల నవీన్ వివరించారు. ఈ సందర్భంగా సీతాశర్మ మాట్లడుతూ జర్మనీ ప్రస్తుతం నైపుణ్యం గల నిపుణుల కొరతను ఎదుర్కొంటుందనీ, నిర్మాణం, ఇంజనీరింగ్ మరియు సమాచారసాంకేతిక వంటి రంగాలలో పెద్ద సంఖ్యలో ఉద్యోగ నియామక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇండో జర్మన్ సమిష్టి కృషితో యువతలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి పరిశ్రమ అవసరాలకు తగ్గట్టు శిక్షణను అందించడం ద్వారా అంతర్జాతీయ నియామకాలు అందించవచ్చని పేర్కొన్నారు.

# సుజాతకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నూజెండ్ల మేజర్ న్యూస్ :

మండలంలోని తెల్లబాడు గ్రామ పాఠశాల ఉపాధ్యాయురాలు శరణు సుజాత గత 27 సంవత్సరాలుగా తన కర్తవ్య నిర్వహణను సక్రమంగా నిర్వర్తిస్తూ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నందుకు గాను 2025 ఏడాదిలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. శుక్రవారం నరసరావు పేట లోని భువనచంద్ర టౌన్ హాల్ లో నిర్వహించిన గురుపూజా దినోత్సవ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, నరసరావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మరియు పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళ చేతుల మీదుగా సుజాత టీచర్ ను సన్మానించి అవార్డును అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు,మండల విద్యాశాఖాధికారులు రవిచంద్ర, సత్యనారాయణ, యూనియన్ నాయకులు, స్థానిక ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా గణపతి పూజలు

**శ్రీనివాస పేట గుంటూరు :** వినాయక గుడి సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి తొమ్మిది రోజులు పూజలు అందుకున్నారు ఈరోజు నిమజ్జల కార్యక్రమానికి ఎమ్మెల్యే గల్లా మాధవి గారు కన్నా లక్ష్మీనారాయణ గారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి తదుపరి రెండు లడ్ల వేలం పాట జరిగినది ఈ లడ్ల వేలం పాటలో బంగారు లడ్డును ఒక భక్తుడు చెన్నుపల్లి నరసింహారావు గారు ఒక లక్ష 37 వేల రూపాయలకి కైవసం చేసుకున్నారు చిన్న లడ్డును ఫ్రూట్స్ మార్కెట్ ఆంజనేయులు గారు 30 వేల రూపాయలకి కైవసం చేసుకున్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి గారి అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే గల్లాగారి మహిళా భక్తులకు వడ్డించడం జరిగినది దాదాపు పదివేల మంది పైగా భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైనందుకుగాను ఇరువురు ఎమ్మెల్యేలకు ఆలయ ధర్మకర్త చల్ల దానయ్య గారు మరియు గణేష్ యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు



# సమాజాన్ని తీర్చిదిద్దేది గురువులు : జడ్పీ ఛైర్మన్ హెని క్రిస్టినా











గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :

ప్రపంచంలోని అత్యున్నత స్థానాలను అధిరోహించేలా విద్యార్థులను తీర్చదిద్దగల మహోన్నతమైన వారు విద్య నేర్పించే గురువులు అని జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా తెలిపారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కళ్యాణమండపంలో జరిగిన గురుపూజోత్సవం 2025 వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా డా. సర్వేపల్లి రాధ కృష్ణ డా.సర్వేపల్లి రాధ కృష్ణన్ దేశానికి ఎనలేని సేవలు అందించారని, ఆయన జన్మదినాన్ని దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటూ ఆయన స్ఫూర్తిని, అశయాలను గర్వంగా స్మరించుకుంటున్నామన్నారు. విద్యావంతులుగా తీర్చిదిద్దే గురువును తల్లి, తండ్రి తరువాత దేవుడు కంటే ముందుగా నమస్కారం తెలిపి గౌరవించే సంప్రదాయం మన దేశంలో ఉందన్నారు. గురువులు తరగతిగదులలో చేస్తున్న కృషి, ప్రోత్సహం వలనే సమాజంలో ఎంతో మంది ఉన్నత స్థాయిలో జీవిస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల కుటుంబం నుంచి వచ్చినందు వలనే తాను ఉన్నత స్థాయి పదవులను సాధించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యాప్రమాణాలు మెరుగుదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు స్వీకరిస్తున్నవారికి, ఇతర ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధ కృష్ణన్ విద్యారంగంలో చేసిన విశేషకృషికి గుర్తింపుగా ఆయన జన్మదినోత్సవాన్ని దేశావ్యాప్తంగా ఉపాధ్యాయదినోత్సవంగా జరుపుకుంటు గురువులను గౌరవించుకోవటం జరుగుతుందన్నారు. సమాజ అభివృద్ధిలో గురువులు తరగతిగదులలో భావిభారత పౌరులైన విద్యార్థులను తీర్చదిద్దిన విధానమే కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రకాశం జిల్లాలో మారుమూల కుగ్రామానికి చెందిన తనని ఐఎఎస్ స్థాయి అధికారిగా ఎదగటానికి తనకు విద్యనేర్పిన గురువులే కారణం అని తెలిపారు. అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో విద్యాబోధన జరిగేలా పూర్తి స్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు కలెక్టర్ జిల్లా తరుపున ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాదు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. సర్వేపల్లి రాధ కృష్ణన్ అశయాలను అలోచనలు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే నిరుపేద విద్యార్థులను సమర్ధవంతమైన పౌరులుగా తీర్చదిద్దటంలో గురువుల పాత్ర కీలకమైందన్నారు. సమాజానికి ఉన్నతమైన వ్యక్తులను అందించేలా ఉపాధ్యాయులు తరగతిగదులలోనే పునాదులు వేసేలా విద్యాబోధన చేయాలన్నారు. శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ జ్ఞాన జ్యోతులు వెలిగించి అజ్ఞాన అంధకారాల నుంచి విజ్ఞానం వైపు నడిపించే సమాజరూపకర్తలే విద్యనేర్పే గురువు అన్నారు. రాష్ట్ర టెక్నలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుక మాట్లాడుతూ తత్వవేత్త, విద్యావేత్త అయిన డా. సర్వేపల్లి రాధ కృష్ణన్ ఉపాధ్యాయుడు నుంచి అంచెలంచెలుగా ఎదిగి దేశంలోనే అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని చేపట్టారని, అందువలన ఆయన జన్మదినాన్ని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటూ గురువులను గౌరవించుకోవటం జరుగుతుందన్నారు. గురువు ద్వారానే జీవితంలో ఉన్నతమైన స్థానాలు అధిరోహించటం సాధ్యం అవుతుందన్నారు. కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రధానోపాధ్యాయులు 09 మందిని, స్కూల్ అసిస్టెంట్ టీచర్లు 20 మందిని, సెకండరీ గ్రేడ్ టీచర్లు 25 మందిని మొత్తం 54 మందిని ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ఎంపిక చేయటం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరు సజీలా తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓలు శాంత కుమారి, ఏసురత్నం, ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ కృషితో

# నియోజకవర్గంలో పరుగులుపెడుతున్న అభివృద్ధి పనులు

**-తాడేపల్లి 17వ వార్డులో రజక కమ్యూనిటీహాల్ పనులు పునఃప్రారంభం**

**-గత ఐదు సంవత్సరాలలో కమ్యూనిటీహాల్ ను పూర్తి చేయలేకపోయిన వైసీపీ**

**-మంత్రి నారా లోకేష్ చొరవతో ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించిన నాయకులు**



మంగళగిరి, మేజర్ న్యూస్:

మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు పేర్కొన్నారు. తాడేపల్లి 17వ వార్డులోని రైల్వేకట్ట వద్ద వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోయిన రజక కమ్యూనిటీ హాలు పనులను టీడీపీ నాయకులు శుక్రవారం పునఃప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వంలో రజక కమ్యూనిటీహాలుకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించగా తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 5 సంవత్సరాలలో కూడా కమ్యూనిటీ హాలును పూర్తి చేయలేకపోయింది. దీంతో ఈ పెండింగ్ పనులను పూర్తిచేయాలని స్థానిక నాయకులు మంత్రి నారా లోకేష్‌ను కోరడంతో ఇటీవల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు. తాడేపల్లికి చెందిన రజక నాయకులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో రజక సామాజిక భవన నిర్మాణానికి గ్రహణం పట్టిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి గుత్తేదారు బేస్మెంట్?తో పాటు పిల్లర్ల దశవరకు పూర్తి చేయగా వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయని అన్నారు. త్వరలోనే కమ్యూనిటీహాలును పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలోని అన్ని సామాజికవర్గాల ప్రజల సౌకర్యం కొరకు నూతన కమ్యూనిటీహాళ్ల నిర్మాణం చేయడంతో పాటు పాత వాటిలో సమస్యలను పరిష్కరించేందుకు మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ముందుకు సాగుతున్నారని వ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, రాష్ట్ర ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ గుద్దంటి నాగేశ్వరరావు, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, ఒలేటి రాము, మేకా పుల్లారెడ్డి, ఉద్దంటి ధనుష్, కేళి వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, కొర్రపాటి విజయ్ కుమార్, అద్దంకి మురళీ, దొంతి రెడ్డి సాంబిరెడ్డి, మేకా శ్రీధర్ రెడ్డి, కాజా శ్రీనివాసరావు, పోతాబత్తిన శ్రీనివాసరావు, కె శైలేజా రాణి, పి కృష్ణావేణి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉద్యోగ కల్పన

**మాచర్ల మేజర్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సహకారంతో మాచర్ల ఎస్ కే బీ ఆర్ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాధికారి జి. తమ్మాజీరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.జె లక్ష్మీ కుమారి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు అందచేయాలన్నారు. మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు, పదవతరగతి పైన చదువుకుని, 15 నుంచి 45 సంవత్సరాల వయసు గల వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొనదల్చినవారు స్కిల్ హబ్ కో– ఆర్డినేటర్ రమావత్ కిరణ్ నాయక్ సెల్ నెంబర్ 7842747682 ని సంప్రదించ గలరు. కోర్స్ కాల వ్యవధి 2 నెలలు ఉంటుంది. ట్రైనింగ్ పూర్తి అయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని తెలిపారు.

# వల్లూరుకు అభినందనలు తెలిపిన తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావుకు దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు అభినందనలు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆ బాటలో నడవాలని ఆశిస్తూ వల్లూరు నరసింహారావును తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించారు. కంటమరాజు కొండూరు గ్రామంలో ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న కె రవీంద్రను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. ఖుషి భాయ్, దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్, టిడిపి పార్టీ అధ్యక్షులు కే. సంనేని శ్రీ అనిత, ఎఎంసి చైర్మన్ ఉన్నం ఝాన్సీరాణి, కొంగర జోగేంద్ర ప్రసాద్, నవీన్, బాలు, హర్ష తదితరులు పాల్గొని సత్కరించారు.

# అంగరంగ వైభవంగా హౌసింగ్ బోర్డ్ ఎస్.ఆర్.కె యూత్ వారి గణేష్ నిమజ్జన కార్యక్రమం



**గుంటూరు,విద్య మేజర్ న్యూస్ :**

గుంటూరు హౌసింగ్ బోర్డ్ నందు గల ఎస్. ఆర్. కె యూత్ వారి గణేష్ నిమజ్జన కార్యక్రమం గురువారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు చెవుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తుల నడుమ గణపతి లడ్డు వేలం పాట,నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గణేష్ లడ్డూ వేలం పాటలో 1,70,000 స్థానికులు సొంతం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం స్వామివారి ఆశీస్సులతో ఎటువంటి విఘ్నాలు లేకుండా నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సాగి చక్రధర్, సి. వి. ఆర్ అనిల్, కార్తీక్, షన్ను,అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ లక్ష్మణ్, పగడాల సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, వెంకట్ రెడ్డి, మామిడి రాము,చెవుల రామోజీ,ఓంకార్,నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు క్రిందపడి వ్యక్తి ఆత్మహత్య

**తెనాలి, మేజర్ న్యూస్ :**



రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కొలకలూరు రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాల వెంబడి మతదేహం ఉందన్న సమాచారంతో తెనాలి జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు ఘటనాస్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. సుమారు 50 ఏళ్ల వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్టు గుర్తించారు. మతుడు లేత ఆకు పచ్చ చొక్కా, తెలుపు మీద ఎరుపు, నలుపు గళ్ల చొక్కా ధరించి ఉన్నాడు. మతదేహం వద్ద టర్కీ టవల్ ఉండడంతో రైతు అయి ఉంటాడని భావిస్తున్నారు. ఛిద్రమైన మతదేహం భాగాలను తెనాలి జిల్లా వైద్యశాల మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆచూకీ తెలిసిన వారు 7207076614 నంబరులో సంప్రదించాలని ఎస్ఐ జి. వెంకటాద్రిబాబు సూచించారు.

# మండలానికి పట్టనున్న మహర్దశ



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల ప్రజలు స్వచ్ఛమైన నీరు త్రాగే అవకాశం అతి త్వరలో దక్కనుంది. మండల కేంద్రానికి సురక్షిత నీటిని అందించేందుకు ఫిల్టర్ బెడ్ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు ఒక అడుగు ముందుకు వేశారు. మంగళగిరి శాసనసభ్యులు , రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో జలజీవన్ మిషన్ క్రింద ఆర్ డబ్ల్యు ఎస్, ఓ హెచ్ ఎస్ ఆర్, బెడ్‌ల నిర్మాణంకు శుక్రవారం కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. 4.7 కోట్ల రూపాయల నిధులతో ఇంటింటి రక్షిత నీరు అందించే బృహత్కర కార్యక్రమానికి భూమి పూజ చేశారు. దీంతో మండల ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చిందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దుగ్గిరాల గ్రామం చుట్టూ గలగల నీరు ఉరకలు వేస్తూ పరవళ్ళు తో ప్రవహిస్తున్నప్పటికీ. మండలలోని ప్రజలు ఆర్వో ప్లాంట్ ద్వారా నీటి డబ్బాలు ద్వారాను, లీటర్ బాటిల్‌ను 20 రూపాయలకు కొనుగోలు చేసి తాగుచుండగా ,మరికొన్ని గ్రామాల్లో సిసిఎల్ ఫ్యాక్టరీ వల్ల నీరు స్వచ్ఛత కోల్పోతుందని గగ్గోలు పెడుతున్న తరుణంలో రాష్ట్ర మంత్రివర్యులు ఉదార స్వభావంతోఉదాహరణతో నియోజకవర్గ ప్రజలకు సేవలందించే సేవ దృక్పథంతో రాష్ట్రంలోనే మంగళగిరిని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దాలనే తపనతో మండల ప్రజలకు రక్షిత నీరు అందించేందుకు కాలం కలిసి వచ్చింది. మండల కేంద్రానికి సురక్షిత మంచి నీటిని అందించే కార్యక్రమంలో భాగంగా నేడు ప్రజా ప్రతినిధులు అధికారులు భూమి పూజ చేయడంతో, మండల ప్రజల బాధలు తొలగిపోయి. స్వచ్ఛమైన నీరు త్రాగేందుకు అవకాశం లభించడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ,నారా లోకేష్ కు అభినందనలు జేజేలు పలుకుతున్నారు. భూమి పూజ కార్యక్రమంలో డి ఈ. ఏ .రామ కృష్ణారావు, సర్పంచి బి ఖుషి భాయ్, ఏ ఈ వేణుగోపాలస్వామి ,ఎంపీపీ షేక్ జబీన్ ,డిప్యూటీ ఎంపీడీవో కే. జవహర్. లాల్ నెహ్రూ, పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద ,ఏఎంసి చైర్మన్ ఉన్న 0 ఝాన్సీ రాణి, టిడిపి మండల అధ్యక్షురాలు కే సం నేని. శ్రీ అనిత, గూడూరు వెంకటరావు ,పసుపులేటి శ్రీనివాసరావు ,వల్లూరు నరసింహారావు, కొంగర జోగేంద్ర ప్రసాద్, దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ , వ ,ల్లూరు నరసింహారావు, గద్దె వాసు , నక్కా చిరంజీవి, షేక్ బాషా ,ఎన్. రవి ,పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రూ.17.55 లక్షలతో లక్ష్మీగణపతి అలంకారం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**



మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో కాణిపాక వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణనాథుడిని శుక్రవారం రూ. 17. 55 లక్షల రూపాయల కరెన్సీ నోట్లతో లక్ష్మీ గణపతి గా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కరెన్సీ నోట్లతో అలంకరించిన లక్ష్మీ గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కేవీవీ ఉత్సవ కమిటీ ప్రతినిధులు లేళ్ల నరసింహారావు, గుండాల సాయి, పాశం శ్రీరామ్ తదితరులు పర్యవేక్షించారు.

# తొలగించిన కార్మికులను కొనసాగించాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఆప్కాస్ లో పనిచేస్తున్న 25 మంది పారిశుద్ధ కార్మికులను చెప్పా పెట్టకుండా తొలగించడం దారుణమని సిఐటియు నాయకులు బి. వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం వి వెంగమ్మ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారులు 60 సంవత్సరాలు నిండినవి అని చెప్పి 25 మందిని కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు. వెంటనే అధికారులు వారిని పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 65 సంవత్సరాల వరకు వారికి ఉందని అన్నారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అన్నారు. రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి పిల్లలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు సంవత్సరాల నుండి చెప్పులు, సబ్బులు, పారలు, నూనెలు పారిశుద్ధ కార్మికులకు ఇవ్వడం లేదని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని చెంగయ్య హెచ్చరించారు. అదేవిధంగా విశాఖపట్నంలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, తాడేపల్లి రూరల్ నాయకులు పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపివేయాలి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్థానిక లింగంగుంట్లలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శుక్రవారం జరిగిన విద్యార్థి విభాగం పత్రిక విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు గుజర్లపూడి ఆకాష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి సంస్కరణలను నీరుగాచే క్రమంలోనే కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుమారు 17 మెడికల్ కళాశాలలకు అనుమతులు తీసుకొచ్చారని అందులో 7కళాశాలలు ప్రారంభం అయిన యని మిగతా 10 కళాశాలలను కూటమి ప్రభుత్వం వారి బినామీలకు అనుమాయులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని ఈ కూటమి ప్రభుత్వం వేలకొలది మెడికల్ సీట్లను వద్దని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమకు వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవని ఇంతకంటే దురదృష్టకరమైన విషయం ఇంకొకటి లేదని, చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం ఈ రాష్ట్ర ప్రజల దురదృష్టమని, గత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పెట్టిన రిజర్వేషన్ల వల్ల చిన్న గ్రామంలో 30 మంది పేద విద్యార్థులు డాక్టర్లు అయ్యారని వారు శుక్రవారం పేద ప్రజలకు సేవ చేస్తున్నారని అదే పంథాను వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా కొనసాగిస్తూ, ఎంతోమంది పేదలను డాక్టర్లు చేయాలని ఆకాంక్షించారని కానీ ఈ ప్రభుత్వం కేవలం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి పేరు వస్తుందని ఉద్దేశంతో ఈ 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తుందని ,విద్యాశాఖ మంత్రి ఇప్పటికైనా ఆలోచన చేసి తక్షణమే ఆలోచనలను విరమించుకోవాలని లేని పక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# గురుపూజోత్సవ వేడుకల్లో పాల్గొన్న నరసరావుపేట ఎంపీ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట పట్టణంలోని భువన చంద్ర టౌన్ హాల్ లో జరిగిన గురుపూజోత్సవ వేడుకల్లో నరసరావుపేట ఎంపీ లావు కృష్ణ దేవరాయలు పాల్గొనడం జరిగింది. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ కి నివాళులర్పించడం జరిగింది జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం జరిగింది. తల్లిదండ్రి తర్వాత గురువుని దైవంగా భావించే గొప్ప సంస్కృతి కలిగిన దేశం మనది. విద్యార్థికి ఉపాధ్యాయుడు చూపించే మార్గమే గొప్ప బంగారు భవిష్యత్తుకు బాటలు పరుస్తోంది. విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులని గుర్తించుకొని సన్మానించుకోవడం వల్ల వారిలో స్ఫూర్తిని నింపినట్లు అవుతుంది. ఉపాధ్యాయులు ప్రస్తుతం వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని బోధన చేయాలి.




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి

# గ్రామ గ్రామాన బీసీ జెండాలు ఎగరాలి

## – ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**


నేటి యువత దురలవాట్లతో నిర్వీర్యమవుతున్న తరుణంలో వారిని సన్మార్గంలో నడిపించే బాధ్యతను తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. శుక్రవారం మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర యువజన నూతన అధ్యక్షులుగా ఎంపికైన పారేపల్లి మహేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేసన శంకరరావు మాట్లాడుతూ... గంజాయి– కొకైన్–డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు బానిసలైన కొందరు యువజనులు తమ శక్తి– యుక్తుల్ని నాశనం చేసుకుంటూ అటు తమ కుటుంబాలకు – ఇటు సమాజానికి పనికిరాకుండా నిర్వీర్యమైపోతున్నారన్నారు. ఈ సందర్భంగా పారేపల్లి నాయకత్వంలోని రాష్ట్ర కమిటీ అన్ని జిల్లాలు–నియోజకవర్గాలు– మండలాలలో యువజన కమిటీలను ఏర్పరిచి, యువజనులను చైతన్య పరుస్తూ,గ్రామ గ్రామాన బీసీ జెండాలు ఎగిరేలా కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగసాంప్రదాయాల బాటలో–వీర తెలంగాణ విప్లవ పోరాటయోధుల ఆశయాల లక్ష్యసాధనలో ఈ దేశానికి నిజమైన స్వేచ్ఛా–స్వాతంత్ర్యాలు సిద్ధింపజేసేలా, యువతను మేల్కొల్పాలన్నారు. ప్రతి గ్రామం–వార్డు–డివిజన్లలో బీసీల జెండాలు ఎగిరేలా–సంఘం ఏజెండాను ప్రతి బీసీ గుండెకు చేర్చేలా,రాష్ట్ర యువజన విభాగం కృషి చేయాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ యువజన విభాగం తమ యువజనుల అవసరాలు – ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తూనే, బీసీ 139 కులాల ప్రజలందరి సంక్షేమం–అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీల హక్కుల సాధన కోసం–రాజ్యాంగబద్ధ రక్షణల కోసం పోరాడుతూనే ఉన్నామన్నారు. విద్యార్థుల వసతి గృహాల సమస్య నుండి జనగణనతో పాటే సమగ్ర కులగణన చేయాలనే వరకు,అనేక సమరశీల పోరాటాలను నిర్వహించి, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఎన్నెన్నో విజయాలను సాధించిందన్నారు.



రాష్ట్ర కోశాధికారి కన్నా మాస్టారు మాట్లాడుతూ, జాతీయస్థాయిలో అపరిష్కృతంగా ఉన్న చట్టసభలలో రిజర్వేషన్ల కోసం, మహిళా రిజర్వేషన్ల లో ఓబీసీ మహిళలకు సబ్ కోటా కోసం, కేంద్రంలో ఓబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు కోసం,ఓబీసీ సబ్– ప్లాన్ తో ప్రత్యేక బడ్జెట్ కోసం పోరాడాల్సి ఉందన్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాల మేరకు,బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కోసం,చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్ల అమలు కోసం, యువతతో కలిసి సంఘటితంగా ఉద్యమిద్దామన్నారు. ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షులు ఎంవివిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ, జాతీయ–రాష్ట్ర కమిటీల పిలుపులకు స్పందిస్తూ,అన్ని జిల్లాలలో ఉద్యమ కార్యాచరణను రూపొందింపజేసి పోరాటాలకు సిద్ధపడాలన్నారు. ప్రతి ఒక్క యువజన నాయకుడు వ్యక్తిగత పని విధానాన్ని మెరుగుపరుచుకుంటూ,సమిష్టి నాయకత్వంలో – ఉమ్మడి కార్యాచరణతో ప్రతి ఒక్క కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు. యువత సమస్యలతో పాటు ప్రజలందరి సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తూనే,పై కమిటీలు ఇచ్చిన పిలుపులను కూడా జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు నూతన యువజన అధ్యక్షుడు పారేపల్లి మహేష్‌ను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర యువజన అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ సంఘ నిర్మాణ సూత్రాలకు అనుగుణంగా, యువజన విభాగ నిర్మాణ –విస్తృతలతో పాటు,సంఘ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అన్ని జిల్లాలు– నియోజకవర్గాలు–మండలాలలో యువజన కమిటీలను ఏర్పాటు చేసి,బీసీ జెండాలు గ్రామ గ్రామాన ఎగిరేలా కృషి చేస్తానన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంత రావు,ఉద్యోగ విభాగ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు గుంటుపల్లి ఉమామహేశ్వర రావు,గుంటూరు జిల్లా మహిళా విభాగ కన్వీనర్ కాగితాల స్వాతి గౌడ్,గుంటూరు నగర అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్,గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఆలా శివాజీ,కార్యదర్శి నల్లబోతు సుబ్బారావు, సిహెచ్ గోపి, ఎనుముల నరసింహారావు, తిరువీధుల కిరణ్,మంద్రు సత్యనారాయణ,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని, నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

# సత్తెనపల్లిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వాసవి మణికంఠ క్లబ్ సత్తనపల్లి వారి ఆధ్వర్యంలో కాకరపర్తి శ్రీనివాసరావు, కుంభా ఏడుకొండలు, అరవ సుధీర్ పీటర్ పాల్, కాసరబాద నాగేశ్వరరావు, నెమలికంటి అరుణ, గుడిపూడి ప్రభాకర్, మాతంగి సాంబశివరావు, బెల్లంకొండ నాగ సాయిప్రసాద్ లను పెన్షనర్స్ అసోసియేషన్ హాల్ నందు సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ గోపి నాయక్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర చాలా కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేబిఆర్ జె ప్రసాద్, జె పి ఎస్ శాస్త్రి, బంకా వాసు బాబు, ఎన్ ప్రసాద్ రాజు, వాసవి మణికంఠ క్లబ్ అధ్యక్షుడు కొప్పురావూరి కాశీ వెంకట సుబ్బారావు, సెక్రటరీ సూరె శ్రీనివాసరావు, ట్రెజరర్ దేవరపల్లి కాశీ విశ్వేశ్వరరావు, జోన్ చైర్మన్ వనమా నాగేశ్వరరావు, కుంభా వీరాంజనేయులు అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మిత్రులు, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.



# రెండు కేజీల గంజాయి స్వాధీనం

**పెదకాకాని మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన పెదకాకాని జనస్పర్ కాలనీలో రెండు కేజీల గంజాయిని పెదకాకాని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు ఇద్దరు వ్యక్తులు వైజాగ్ నుండి గుంటూరు కు రైలు ద్వారా గంజాయిని పెదకాకానికి తరలించినట్లుగా సమాచారం అందుకున్న పెదకాకాని క్రైమ్ పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి గంజాయి కి సంబంధించి ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం

# ఆటో డ్రైవర్లకు ఆదుకోవాలి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 2025 ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడంతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగాలు ఇచ్చి డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సత్తెనపల్లి ఏరియా సమితి గౌరవ అధ్యక్షులు, న్యాయవాది నరిశెటీ వేణుగోపాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని అమరావతి ఆటో పాయింట్ లో ఆటో యూనియన్ కరపత్రాలు ఆవిష్కరణ సందర్భంగా ఆటో డ్రైవర్ల సభలో వేణుగోపాల్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు ఇచ్చిన ఓలా ఉబర్ రాపిడ్ వాహనాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేసి, ప్రభుత్వం యాప్తో నడిపించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైల్వేస్టేషన్లో బస్ స్టాండ్లో ఓలా, ఉబర్, రాపిడ్, టు వీలర్ మోటార్ సైకిల్ నిషేధించి ఆటో డ్రైవర్లకు జీవించే హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐ టి యు సి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ... డ్రైవర్ల హక్కుల సాధనకు పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వాలు కళ్ళు తెరిపించండి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా పెంచిన నిత్య అవసర వస్తువులు బియ్యం, పప్పులు కాయకూరలు, వంట నూనె, వంట గ్యాస్, విద్యుత్తు చార్జీలు భారీగా పెంచి డ్రైవర్లకు ఒక పూట కడుపునిండా తిండి లేకుండా చేస్తూ, మరొకవైపు రాజకీయ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులకు లక్షల్లో జీతాలు, వేలల్లో పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. పేద వారైనా డ్రైవర్ల కుటుంబాలపై ఆర్థిక భారాలు వేస్తూ ఉన్న ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి మనహక్కుల సాధనకు పోరాడాలని కోరారు. డ్రైవర్ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారం 15000 రూపాయలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని కోరారు. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు వి లక్ష్మి చెన్నకేశవ, ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు డి. ఆర్. మస్తాన్, ఆటో యూనియన్ నాయకులు షేక్ మహబూబ్. డి బాబు. ఏ రమేష్. చిలక జిప్సను, శీను, మేకా కోటేశ్వరరావు, చెన్నారావు, కిరణ్, రామయ్య, జాను, శంకర్, శ్రీనివాసు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

